@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం, 06 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04



## అడవులను కాపాడడం మన బాధ్యత..

- మద్దిమడుగులో చింతమట్టం ఏకో టూరిజం పార్కు ప్రారంభం
- విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్5:

**అడవులను కాపాడటం మన అందరి బాధ్యతని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో చింతమట్టం ఏకో టూరిజం పార్క్‌ను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. పర్యావరణం పై తోటి వారికి సంపూర్ణంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సూచనలు, అందించడం ద్వారా వారిలో చైతన్యం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములవుతరాని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పూర్తిగా అటవీ ప్రాంతంలో ఉంటునందున వన్యప్రాణులకు ఆటంకం కలిగించకుండా సమయస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలన్నారు. అనంతరం మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ, మిగతా 2లో..










## వయో వృద్ధులకు ఇంటినుంచే ఓటేసే ఛాన్స్

- మరణించిన వారి ఓట్లనే తొలగించాం
- స్త్రీ, పురుష ఓటర్లు సమానం
- ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

2




## మళ్లీ ఐటీ దాడుల కలకలం

- హైదరాబాద్, చెన్నైలలో ఏకకాలంలో సోదాలు
- వంద బృందాలతో ఫైనాన్స్, చిట్‌ఫండ్స్‌లపై దాడి

వివరాలు 02లో..



## నేటినుంచి ముఖ్యమంత్రి అల్పాహార పథకం

- రావిర్యాలలో ప్రారంభిం చనున్న సిఎం కెసిఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5: ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ సర్కారు మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం కోసం, విద్యార్థుల హాజరు మిగతా 2లో..



## జ్వరాల పంజా

### పడకేస్తున్న ఏజెన్సీ పల్లెలు

- తెలంగాణలో విజృంభిస్తున్న విష జ్వరాలు
- ఆస్పత్రికి క్యూ కడుతున్న పల్లె జనం

నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5:

తెలంగాణలో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులతో జనం సతమతం అవవుతున్నారు. వేలాది మంది ప్రభుత్వ ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. వివిధ జిల్లాలతో పాటు హైదరాబాద్‌లోనూ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్న వారి సంఖ్య కూడా అధికంగా ఉంది. భిన్నమైన వాతావరణం నెలకొంది. ఓ వైపు వర్షాలు, మరోవైపు విపరీతమైన ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు జ్వరం వంటి వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్నారు. వీటికి తోడు కాళ్లు, కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు. విష జ్వరాలతో మిగతా 2లో..



## మోదీ వ్యాఖ్యలు హాస్యాస్పదం!

- మరి జగన్ కేసుల మాఫీ కోసం కలుస్తున్నారా?
- వైద్యవిద్యలో తెలంగాణ విప్లవం సాధించింది
- సిద్దిపేటలో వేయి పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో హరీశ్‌రావు

నేటి ఫోకస్‌న్యూస్, సిద్దిపేట-అక్టోబర్5: తెలంగాణ సీఎం కేసీఆర్ ఢిల్లీ వచ్చినప్పుడు తనతో ఎన్డీఏలో చేరేందుకు ఆసక్తి చూపించారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మంత్రి హరీష్ రావు అన్నారు. కేటీఆర్‌ను సీఎం ను చేసేందుకు సహకరించాలని కోరారని ప్రధాని మిగతా 2లో..




## విజయ డెయిరీ మరింత పురోగతి

- రైతులకు 350 కోట్ల బకాయిల చెల్లింపు
- రావిర్యాల కొత్త ప్లాంట్‌కు మంత్రుల ప్రారంభోత్సవం
- పాడిరంగం అభివృద్ధి చేస్తున్నామన్న కేటీఆర్..

నేటి ఫోకస్‌న్యూస్, రంగారెడ్డి-అక్టోబర్5:

విజయ డెయిరీని మరింతగా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని మంత్రి కెటిఆర్ అన్నారు. రైతులకు అండగా విజయ నిలుస్తుందని అన్నారు. విజయ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడి రైతులకు ఇప్పటి వరకు రూ.350 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలను కూడా త్వరలోనే అందిస్తామని మిగతా 2లో..





నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం, 06 అక్టోబర్, 2023



# అడవులను కాపాడడం మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి..)



అచ్చంపేట ప్రజలు సుభిక్షంగా ఉండాలని, త్వరలో నిర్మాణం చేపట్టబోయే ఉమామహేశ్వర, చెన్నకేశవ, నిరంజన్ షా వలి, మద్దిమడుగు అంజన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులపై ఎలాంటి ఆటంకాలు ఎదురైనా సత్వరమే పూర్తి అయ్యేందుకు ఆ భగవంతుడినీ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీక్యనాయక్, పదర జెడ్పిటిసి రాంబాబు నాయక్, వైస్ ఎంపీపీ వరుణ్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, సిడబ్ల్యూ డబ్ల్యూ లోకేష్ జైస్వాల్, ఎఫ్ డి క్షితిజ, జిల్లా ఫారెస్ట్ అధికారులు రోహిత్ గోపిడి, విశాల్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అటవీ శాఖ సిబ్బది, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మళ్లీ ఐటీ దాడుల కలకలం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, అక్టోబర్5:** ఐటి సోదాలు మరోమారు కలకలం రేపాయి. గురువారం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు కొన సాగాయి. హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఇన్‌కం ట్యాక్స్ సోదాలు చర్చనీయాంశంగా మారాయి. భారీ స్థాయిలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏకంగా 100 బృందాలు నగరంలోని చాలా ప్రాంతాల్లో దాడులు చేస్తున్నాయి. అక్టోబర్ 5వ తేదీ గురువారం ఉదయం నుంచి ఈ సోదాలు జరుగుతున్నాయి. పలు చిట్ ఫండ్స్ కంపెనీల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. జీవన్ శక్తి, ఈకామ్ సంస్థల్లోనూ దాడులు జరుగుతున్నాయి. ఉదయం 6 గంటల నుంచి ఏకకాలంలో 100 బృందాలతో సోదాలు చేపట్టారు. చిట్ ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు టార్గెట్‌గా రైడ్స్ కొనసాగాయి. అమీర్‌పేట్, శంషాబాద్, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు పలు ప్రాంతాల్లో రైడ్స్ కొనసాగాయి. అమీర్‌పేట్ పూజకృష్ణ చిట్ ఫండ్స్ సంస్థపై 20 బృందాలు తనిఖీలు నిర్వహించాయి. డైరెక్టర్స్ సోంపల్లి నాగరాజేశ్వరి, పూజలక్ష్మి, ఎండీ కృష్ణ ప్రసాద్ ఇళ్లపై కూడా ఐటీ సోదాలు కొనసాగాయి. శంషాబాద్‌లో చిట్ ఫండ్స్ సంస్థ యజమాని రఘువీర్ ఇంటిపై సోదాలు జరుగుతున్నాయి. కూకట్‌పల్లి ఇందు ఫార్చ్యూన్ విల్లాలో అరికపూడి కోటేశ్వరరావు ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ సంస్థల్లో ఆదాయపన్ను చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలతో సోదాలు సాగాయి. సోమేపల్లి నాగేశ్వరీ, కృష్ణ ప్రసాద్, పూజ కృష్ణ, రమేష్ నాయుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సోదరుడు వజ్రనాథ్ తో పాటు, రఘువీర్, కోటేశ్వర్ రావు నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు, తెలంగాణలోని 100 చోట్ల ఏకకాలంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టాన్నారు. చెన్నై లోని జగత్ రక్షకన్ ఆఫీస్ తో పాటు పలు హోటల్స్, హాస్పిటల్స్ లోనూ తనిఖీలు జరుగుతున్నాయి. తమిళనాడులోని డీఎంకే ఎంపీ జగన్ రక్షకన్? ఇంట్లో ఐటీ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 40 ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. గతంలోనూ హైదరాబాద్ భారీ స్థాయిలో ఐటీ సోదాలు జరిగిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తుండటం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గత జూన్ నెలలో హైదరాబాద్ లో ఐటీ భారీ కుంభకోణాన్ని బట్టబయలు చేసిన సంగతి తెలిసిందే. 40 కోట్ల రూపాయల స్కామ్ ను ఐటీ అధికారులు బయట పెట్టారు. 8 మంది ట్యాక్స్ కన్సల్టెంట్లు, రైల్వేలు, పోలీసు శాఖలకు చెందిన పలువురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు ఆనాడు గుర్తించారు.

# జ్వరాల పంజా..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు జనాలు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ఓపీ పేషెంట్లతో కిటకిటలాడుతున్నాయి. ఇంట్లో ఒకరితో మొదలైన జ్వరం కుటుంబ సభ్యులంతా జ్వరాల బారిన పడుతుండడంతో భయాందోళనలు చెందుతున్నారు. విష జ్వరాలు మారుమూల గ్రామాల్లో, తండాలతో పాటు పట్టణాల్లో సైతం ఎక్కువగా నమోదవుతున్నాయి. విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల తీవ్రత గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ పల్లెల్లో జ్వరాలు హడలెత్తిస్తున్నాయి. దీంతో ఏజెన్సీలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జ్వరాల బాధితుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలరోజుల వ్యవధిలో 42 మంది మృతి చెందడంతో ప్రజలు హడలిపోతున్నారు. సాధారణంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో విష జ్వరాల కేసులు నమోదవుతాయని, అయితే ఈ నెలలో కూడా డెంగీ, మలేరియా కేసులు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు వైద్యులు. నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. జ్వరాల నియంత్రణకు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగాలని సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా తరుచూ నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు సోకుకండా చేతులను శుభ్రం చేసుకోవాలని, మాస్కులను ధరించాలని సూచిస్తున్నారు వైద్యులు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహా ఇస్తున్నారు.

# బీజేపీవి నీచ రాజకీయాలు

## - గవర్నర్‌పై మండిపడ్డ మంత్రి హరీశ్‌రావు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5:**

గవర్నర్ కోటా కింద ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ తిరస్కరించడంపై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరుకల జాతిలో ఒకరికి, విశ్వ బ్రాహ్మణ కులంలో ఇంకొకరికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాం. ఇలాంటి వారిని గవర్నర్ తిరస్కరించారు. దేశంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు.విశ్వ బ్రాహ్మణులు, ఎరుకల కులాలు జట్టుకట్టి బీజేపీకి గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీ అయినా ఎరుకల జాతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందా..? బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీగా ఎన్నికైతే తప్పా..? బీఆర్ఎస్ ఏమైనా నిషేధిత పార్టీనా..? ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ వాళ్లకే నామినేట్ పదవులు కట్టబెట్టారు. ఆ రాష్ట్రానికి ఒక నీతి.. తెలంగాణకు ఒక నీతా..? కులాలు, జాతుల గురించి ఆలోచించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# మోదీ వ్యాఖ్యలు హాస్యాస్పదం!

(మొదటి పేజీ తరువాయి..)

మోదీ చేసిన వ్యాఖ్యలపై హరీష్ రావు పరోక్షంగా స్పందించారు. కేసీఆర్ ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా ప్రాజెక్టుల గురించి ..నిధుల గురించి అడుగుతారని.. అదే ఏపీ సీఎం జగన్ వస్తే.. సీబీఐ కేసుల గురించే మాట్లాడతారని పార్లమెంట్‌లోనే చెప్పారరి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇది లావుంటే సిద్దిపేటలో సిద్దిపేటలో మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నూతనంగా నిర్మించిన 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. 175 సీట్లు సిద్దిపేట మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు పొందు తారని, ఇందులో 25శాతం అంటే 25 సీట్లు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి చదువుతారని, తెలంగాణ అభి వృద్ధి ఏంటో అర్థం అవుతుందని ప్రశంసించారు.స్టాఫ్ నర్స్ ల పేరు మారుస్తూ నర్సింగ్ డాక్టర్ గా పిలుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సిద్దిపేట మెడికల్ కాలేజ్ నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రికి పంపించేవారు కానీ ఇకపై నుండి ఇక్కడే సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతా యని, నూతన క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. ఇకనుండి క్యాన్సర్ చికిత్స కూడా ఇక్కడే అందించబడుతుందని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ఆస్పత్రిలో 40 పడకల డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, 15 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందులో 8 మార్జిలర్ ఆపరేషన్ థియేటర్లు నిర్మించుకున్నామని, 100 ఐసియు బెడ్ లు పూర్తి సామర్థ్యంతో సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రైవేట్ కి దీటుగా వైద్య సేవలు అందిస్తామని వెల్లడించారు. 30 పడకలతో ఎమర్జెన్సీ వార్డు ఉంటుందని, 23 కోట్లతో 50 పడకల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాకు ఏర్పాటు చేయబోతున్నామని, 875 మంది వైద్య విద్యార్థులు ఉంటారని హరీష్ రావు వివరించారు. 13 డిపార్ట్ మెంట్లలో పిజి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మరో 3 నూతన పిజి సీట్లు ఏర్పాటు చేశామని, ప్రతి ఏడాది 62 మంది పిజి విద్యార్థులకు కూడా చదివే అవకాశం ఉందన్నారు. సంపన్నుల పిల్లలే డాక్టర్ చదువు చదవాలన్న నానుడిని మారుస్తూ రైతులు, కూలీల పిల్లలు కూడా ఎంబిబిఎస్ చేసే అవకాశం ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చారని కొనియాడారు. నర్సింగ్, బి ఫార్మసీ కాలేజ్ లు సిద్దిపేట లో ఉన్నాయని, 280 మంది డాక్టర్లు 24 గంటలు వైద్య సేవలు అందిస్తారని, వీరితోపాటు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న 150 మంది డాక్టర్లు కూడా సేవలు అందిస్తారని ప్రశంసించారు. ప్రాథమిక చికిత్స నుండి ప్రాణాంతక వ్యాధుల వరకు అన్ని వైద్య సేవలు అందించబడతాయని, ఒకప్పుడు మనం నీళ్లు చూడనోళ్లం..కానీ ఇప్పుడు కరువు కూడా తెలియడం లేదని హరీష్ రావు చెప్పారు. వైద్య వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం ఒక విప్లవం సృష్టించిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు సిద్దిపేటలోనే చేసుకోవచ్చని చెప్పారు. రూ.15 కోట్లతో క్యాన్సర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశామన్నారు. దవాఖానలో 15 ఆపరేషన్ థియేటర్లు న్నాయని చెప్పారు. నాలుగో ఫ్లోర్‌లో 100 ఐసీయూ బెడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 30 ఎమర్జెన్సీ బెడ్స్ ఉన్నాయన్నారు. ఇకపై వైద్య సేవలకు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సిద్దిపేటలో డయాలసిస్ బెడ్లు 40 పెంచుతున్నామని వెల్లడించారు. రూ.23 కోట్లతో సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నిరకాల వ్యాధులకు సిద్దిపేటలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. స్టాఫ్ నర్సులను నర్సింగ్ ఆఫీసర్ అని పిలిచేలా జీవో ఇచ్చామని వెల్లడించారు.




## నేటినుంచి ముఖ్యమంత్రి

# అల్పాహార పథకం

(మొదటి పేజీ తరువాయి..)

పెంచేందుకు మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. దసరా కానుకగా, అక్టోబర్ 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' ప్రారంభం కానుంది. ఈ మేరకు సీఎం బ్రేక్ ఫాస్ట్ మెనూ ఖరారైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల జడ్పీహెచ్ఎస్‌లో ఈ పథకాన్ని శుక్రవారం ఉదయం 8:45 గంటలకు ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,147 పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారు. పాఠశాల ప్రారంభానికి 45 నిమిషాల ముందే అల్పాహారం అందివ్వనున్నారు. ఇందులో ఇడ్లీ సాంబార్,గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ, పూరి, ఆలు కుర్మ లేదా టమాటా బాత్ విత్ రవ్వ, చట్నీ ఉప్మా, సాంబార్ లేదా కిచిడి, చట్నీ వంటివి చేర్చారు. ఒక్కోరోజు ఒక్కో విధంగా మెనూ ఉంటుంది.

# వయో వృద్ధులకు ఇంటినుంచే ఓటు వేసే ఛాన్స్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్ 5:** తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 80 ఏండ్లు దాటిన వారు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణలో ఏకపక్షంగా ఓట్లు తొలగించామనడం సరికాదన్నారు. 2022-23లో 22 లక్షల ఓట్లు తొలగించామన్న ఆయన...డెత్ సర్టిఫికెట్లు ఉన్న వాటినే ఓటర్ జాబితా నుంచి తొలగించామన్నారు. అప్లికేషన్ వచ్చిన తర్వాతే ఓటర్లను జాబితా నుంచి పేర్లు తొలగించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను ఎంతో పారదర్శకంగా రూపొందించినట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలపై సమీక్ష కోసం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇతర కమిషనర్లతో కలిసి హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. 2022-23 ఏడాదిలో 22 లక్షలకు పైగా ఓట్లను పరిశీలించి తొలగించినట్లు తెలిపారు. ఏకపక్షంగా ఓట్లను తొలగించలేదని స్పష్టం చేశారు. ఫామ్ అందిన తర్వాతే ఓట్లను తొలగించినట్లు పేర్కొన్నారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. 18 నుంచి 19 ఏండ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 35,356 ఉండగా, ఒక్కో పోలింగ్ స్టేషన్లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిం చామని ఆయన తెలిపారు. ఆయా పార్టీల సూచనలు, సలహాలను స్వీకరించామన్నారు. ఎన్నికల ఖర్చు పెంచాలని కొందరు అడిగారని చెప్పారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో 3.17 మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ట్రాన్స్ జెండర్లు 2,557, వందేళ్లు దాటిన ఓటర్లు 7,600 మంది ఉన్నారని తెలిపారు. 8.11 లక్షల మంది యువకులు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జులై తర్వాత దరఖాస్తు చేసుకున్న 2.21 లక్షల యువతకు ఓటు హక్కు కల్పించామన్నారు. 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్న రాజీవ్ కుమార్, 18 - 19 ఏళ్ల యువ మహిళా ఓటర్లు 3.45 లక్షల మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 35,356 ఉండగా.. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సగటు ఓటర్ల సంఖ్య 897గా ఉందన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణాలో మహిళలు, పురుష ఓటర్లు సమానంగా ఉన్నారన్నారు. 80 ఏళ్ళు దాటిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామని, సమాజం లోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తు న్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు 35,356 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అభ్య ర్థులు ప్రచార ఖర్చును పెంచాలని పార్టీలు కోరినట్లు రాజీవ్ కుమార్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సన్న ద్ధతలో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులతో సమావే శమయ్యామని, ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావంపై కొన్ని పార్టీలు ఆందోళన వెలిబుచ్చాయని తెలిపారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరగొచ్చని కొన్ని పార్టీలు ఆందోళన చెందాయన్నారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించింది సీఈసీ. సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని నర్మగర్భ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ప్రలోభాల విషయమై అధికారులను కాస్త గట్టిగానే అప్రమత్తం చేసినట్లు తెలిసింది. దేశంలోనే ఎక్కువగా ఎన్నికల వ్యయం అయ్యే రాష్ట్రాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయన్న ఈసీ బృందం, ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకునే మొత్తం మాత్రం చాలా తక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఫిర్యాదులు పెద్ద మొత్తంలో వస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో అందుకు అనుగుణంగా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు, కానుకలు స్వాధీనం చేసుకోవడం లేదని అధికారులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఎన్నికలు పూర్తి స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాలంటే ప్రలోభాలను అరికట్టాల్సిన అవసరం ఉందని ఈసీ అభిప్రాయపడింది. అధికారులు కూడా అందుకు అనుగుణంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశంలో క్రమంగా ఎన్నికల హింస తగ్గుతోందని, ఇదే సమయంలో ప్రలోభాలు పెరుగుతున్నాయని, హింస తగ్గేందుకు డబ్బు, మద్యం పంపిణీ కూడా ఒక కారణమని వ్యాఖ్యానించారు.

## రాయలసీమ ఎత్తిపోతలపై

# చర్యలు తీసుకోండి

## - అనుమతి లేకుండా పనులను కొనసాగిస్తోంది

## - కేఆర్ఎంబీకి ప్రభుత్వం లేఖ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5:**

కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అక్రమంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను కొనసాగిస్తోందని.. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల ఈఎన్సీ మురళీధర్ కేఆర్ఎంబీకి లేఖ రాశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు లేఖ రాసిన తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పనులు చేపడుతోందని లేఖలో పేర్కొన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను ధిక్కరిస్తోందని.. 1976, 1977 అంతర్రాష్ట్ర ఒప్పందాలకు విరుద్ధంగా బేసిన్ వెలుపలకు నీటిని తరలించే పనులు కొనసాగిస్తోందని ఫిర్యాదు చేశారు. చెన్నై తాగునీటి సరఫరా, రాయలసీమ తాగునీటి అవసరాలు, వెలిగోడు, సోమశిల, కండలేరు జలాశయాల కోసం 59 టీఎంసీల నీటిని తరలించేలా పనులు కొనసాగిస్తోందని పేర్కొంది. బచావత్ ట్రైబ్యునల్‌కు విరుద్ధంగా బేసిన్ వెలుపలకు నీటిని తరలించే పనులు కొనసాగిస్తున్నారన్నారు. కేవలం 1500 క్యూసెక్కుల నీటిని మాత్రమే తరలించాల్సి ఉండగా.. 80వేల క్యూసెక్కుల సామర్థ్యం వరకు పనులు చేపట్టారని తెలిపింది. శ్రీశైలం కుడికాల్వకు లైనింగ్ పనులను కూడా చేపడుతున్నారని గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో గుర్తు చేశారు. ఒప్పందాలు, ఎన్జీటీ తీర్పునకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పనుల వల్ల తెలంగాణ ప్రాజెక్టులపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా చేపడుతున్న రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపివేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రజలకు ఉన్న న్యాయమైన హక్కులను కాపాడాలని బోర్డుకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ వివాదాన్ని పరిష్కరించడానికి ట్రైబ్యునల్ పదవీ కాలం పొడిగిస్తూ.. కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలపై ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని చాలాసార్లు కోరింది. ఈ విషయంపై 2014లో కేంద్రం తగిన నిర్ణయం తీసుకోకపోవడంతో.. 2018లో తెలంగాణ సుప్రీంకోర్టు తలుపులను తట్టారు. ఆ తర్వాత 2021లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ రెండో భేటీలో ట్రైబ్యునల్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ అడ్డంకిగా మారిందని కేంద్రం తెలిపింది. దీంతో గత్యంతరం లేక పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఆ తర్వాత ట్రైబ్యునల్ గడువు పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# టీఎస్ఆర్టీసీ ఐటీఐ కొత్త కళాశాలకు డీజీటీ అనుమతి


**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5:** ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ శుభవార్త తెలిపింది. హైదరాబాద్ శివారు హకీంపేటలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా(టీఎస్ఆర్టీసీ) ఐటీఐ కొత్త కళాశాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్(డీజీటీ) తాజాగా అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుంచే కళాశాలను ప్రారంభించాలని సంస్థ నిర్ణయించింది. 10వ తరగతి విద్యార్హతతో మోటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్ లలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 9వ తేదీన వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించడం జరుగుతోంది. ఈ విషయాన్ని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్ అధికారికంగా ప్రకటించారు. కోర్సుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలిపారు. ఈ విషయమై సజ్జనర్ మాట్లాడుతూ.. 'తక్కువ వ్యవధిలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వరంగల్, హకీంపేటలో ఐటీఐ కళాశాలలను టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది. గత విద్యా సంవత్సరం నుంచే వరంగల్ ఐటీఐని సంస్థ ప్రారంభించింది.

## విజయ డెయిరీ మరింత

# పురోగతి

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రావిర్యాల వద్ద దేశంలోనే అత్యాధునిక, ఆటోమేషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో నిర్మించిన విజయ మెగా డెయిరీని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ మెగా డెయిరీని 40 ఎకరాల విస్తీర్ణంలో రూ. 250 కోట్లతో నిర్మించారు. రోజుకు లక్ష లీటర్ల టెట్రా బిక్ పాల ఉత్పత్తి చేసేలా మిషనరీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాడి రైతులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. భారతదేశంలోనే అతి పెద్దదైన మెగా డెయిరీని మన రాష్ట్రంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రికార్డు సమయంలో 2 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలోనే పూర్తి చేసి ప్రారంభించుకున్నాం. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం అభినందనీయం అని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యవసాయదారులు, రైతులు వ్యవసాయం మీద, పంటల ఉత్పత్తి మీద కాకుండా పాడి మీద కూడా ఆధారపడుతారని కేటీఆర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంట్లో ఒకటో రెండు బర్రెలు, ఆవులు ఉంటాయి. ఆ కల్చర్ తరతరాలుగా ఉంది. గత ప్రభుత్వాలు విజయ డెయిరీని ప్రోత్సాహించలేదు. పాలు పోసే రైతులను గత ప్రభుత్వాలు ప్రోత్సహించకుండా నిరుత్సాహపరిచారు. నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. మన కేసీఆర్ నాయకత్వంలో పాడి రైతులకు రూ. 4 ఇన్సెంటివ్ ఇవ్వడం ప్రారంభమైన తర్వాత లక్షన్నర లీటర్ల నుంచి 4 లక్షల పైచిలుకు లీటర్లు సరఫరా చేసే స్థాయికి ఎదిగింది. భవిష్యత్‌లో విజయ డెయిరీ మరింత విస్తృతమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. స్సెంటివ్ రూపంలో పాడి రైతులకు ఇప్పటి వరకు రూ. 350 కోట్ల ప్రోత్సహకాలు ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. మిగతా బాకీ కూడా త్వరలోనే ఇస్తాం. ఆందోళన అవసరం లేదు. ఇందులో రైతులు కూడా ఉన్నారు. ఇప్పటికే రుణమాఫీ కోసం రూ. 21 వేల కోట్లు ఇచ్చాం. రైతుబంధు కింద రూ. 73 వేల కోట్లు ఇచ్చాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ కోసం ఏడాదికి రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. రూ. 1500 కోట్లు ఖర్చు పెడుతూ రైతుబీమా ఇస్తున్నాం. పాల రైతులకు ఇన్సెంటివ్ ఇస్తున్నాం. ఇలా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటున్నాం అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.



# రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 5:

నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో రూ.20 లక్షల నిధుల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా అహర్నిషలు శ్రమిస్తున్నరని, పల్లే ప్రగతి ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమని భావించి పల్లేలను అభివృద్ధి దిశగా పయాణించేలా కృషి చేస్తున్నరన్నారు. సిఎం.కేసీఅర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని, పల్లెల సర్వతోముఖాభివృద్దే లక్షంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. సిఎం.కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి కేసీఆర్ పెద్దపీట

- కార్పోరేట్‌కు దీటుగా రెసిడెన్షియల్ విద్య
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ-అక్టోబర్5: దేశంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ముఖ్యమంత్రి కేసీఆర్ కార్పొరేట్ స్కూల్స్‌కి దీటుగా తయారు చేశారని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణం శ్రీనివాస నగర్‌లోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో 228 ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలను 1001కి పెంచి, విద్యార్థులకు ఉన్నతమైన విద్యని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. గతంలో ఈ పాఠశాలకు ఎంపీగా స్పోర్ట్స్ మీట్‌కి వచ్చాను. నేడు శాసన మండలి చైర్మన్ హోదాలో మళ్లీ వచ్చాను. చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడలు అనేవి విద్యార్థులకు చాలా అవసరం. ఆటలు శారీరక దృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి. ఆటలో అయినా, జీవితంలో అయిన గెలుపు ఓటములు చాలా సహజం అన్నారు. గెలవాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తే ఖచ్చితంగా విజయాన్ని సాధిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రెసిడెన్షియల్ పాఠశాలలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఉన్నతమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు గొప్ప భవిష్యత్ ను రెసిడెన్షియల్ పాఠశాలలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లలో పని చేస్తున్న అధ్యాపక సిబ్బంది కూడా గొప్పగా పని చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ విజయసింహా రెడ్డి, జిల్లా రైతు బంధు చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరళ, ప్రిన్సిపల్ నర్సింహా రెడ్డి,ఆర్ సి. ఓ షాకిన తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నేటి ఫోకస్‌న్యూస్, జగిత్యాల-అక్టోబర్5: బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బుర్ర సాయి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 30 మంది కార్యకర్తలు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిసగోని శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర విజయ్, మడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్వీని విక్టోరియాకు ఘన స్వాగతం

నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5: యూరప్ ఖండంలోని సెరిబియా దేశ రాజధాని బెల్గ్రేడ్‌లో జరిగిన వరల్డ్ ఓపెన్ వాటర్ ఫిన్ స్విమ్మింగ్‌లో బంగారు పతకం, రజత పతకాలు గెలుచుకున్న భారత స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా గురువారం తన సొంత గడ్డ హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కోచ్ లు దినేష్ రజోరియ, రాధిక, అభిమానులు పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు. ప్రపంచవ్యాప్తంగా 17 దేశాల పాల్గొనగా గోల్డ్ మెడల్, రజత పతకం గెలిచాక క్వీన్ విక్టోరియా.. తొలిసారి హైదరాబాద్ వచ్చారు. అనంతరం విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోచ్ లు%గా% సన్మానించి, అభినందించారు. క్వీన్ విక్టోరియా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తోందన్నారు. అందరి ప్రోత్సాహంతో భవి ష్యత్తులో మరిన్ని విజ యా లు సాధిస్తానని క్వీని విక్టోరి యా ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఓపెన్ వాటర్ ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో వరుసగా పతకాలు సాధించిన తొలి భారత స్విమ్మర్‌గా గంధం క్వీని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే.

## కుట్ర కేసు ఏడాది దాటినా మేల్కోరా

- సంతోష్‌ను ఇప్పటికైనా అరెస్ట్ చేస్తారా
- ఘాటు విమర్శలతో రేవంత్ ట్వీట్

నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5: బీఆర్ఎస్ సర్కార్‌ను ఉద్దేశించి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం దేశ వ్యాప్తంగా పెద్ద సంచలనం సృష్టించింది. తాజాగా ఇదే అంశాన్ని గుర్తు చేస్తూ ట్వీట్ చేశారు. కేసీఆర్! మీ ఎమ్మెల్యేలకు బీజేపీ ఎరవేస్తున్నదని తెలంగాణ ప్రజలకు మొర పెట్టుకున్నది యాది కున్నదా?, అదే తెలంగాణలో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మీ ఇద్దరు తోడు దొంగలు ఆడిన నాటకం గుర్తొచ్చిందా?, ఆ కేసుకు ఏడాది కావొస్తున్న శుభ సందర్భంలో.. మీ సర్కారును కూలదోస్తామన్న కుట్రదారు సంతోష్ హైదరాబాద్ వచ్చిండటగా?, ఇన్నాళ్లు అడ్రస్ దొరకలేదని తప్పించుకుంటిరి.

# కేంద్రం పైసలు రాష్ట్ర ప్రభుత్వం సోకులు



పెద్దవంగర ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) అక్టోబరు 5:

బీజేపీ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రములోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రధాని రెండు సార్లు రాష్ట్రానికి రావడం, పసుపు బోర్డు తేవడం చాలా గొప్ప విషయం అని, రాష్ట్రానికి వచ్చే పైసలు అన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే అవన్నీ వాడు కుంటు మేమే ఇస్తున్నాము అని సొమ్మకడిధి సోకు ఒకడిధి అని బీజేపీ పార్టీ మీద బురద చల్లడం సరి అయినది కాదు అని శ్రీనివాస్ అన్నాడు. కనీసం ఏ మండలంలో ఏ ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిది ఒక్కరైనా అడిగిన కేంద్ర ప్రభుత్వ నిధులతో గురించి చెప్పలేని పరిస్తితులలో వాళ్ళు ఉన్నారని,గ్రామ పంచాయతీలకు పైసలు మోధి ఇస్తుంటే అవి కమిషన్ల పేరుతో కాంట్రాక్టర్లకు అమ్ముకుంటూ వేల కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు ఈ బి ఆర్ ఎస్ పార్టీ అని ,ప్రజలను మభ్యపెట్టడం బి ఆర్ ఎస్ పార్టీ అని శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.ఇప్పుడే నిద్ర లేసి, తాడు బోగరం లేకుండా తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీని చూస్తుంటే నవ్వొస్తుంది అని దానికి డిపాజిట్లు కూడా దక్కవు అని కచ్చితంగా పాలకుర్తిలో,రాష్ట్రంలో కాషాయం జెండా ఎగుర వేస్తం అని కర్ర శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము,ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి




తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 05:

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి లభిస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ లు తెలిపారు.శ్రీ నిధి,మెప్మాల ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల, కంటాయపాలెం, నాంచారి మడూరు, అమ్మాపురం, తొర్రూర్ రైతు వేదికలలో 4వ విడత కుట్టు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ అంజయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు సహకారంతో రూ.5.17 కోట్లు వెచ్చించి పాలకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో కుట్టు శిక్షణను అందిస్తున్నారని తెలిపారు. ఒక్కొక్క మహిళపై రూ.17 వేల వరకు ఖర్చు చేస్తున్నారని స్పష్టం చేశారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా టైలరింగ్ మిషన్ అందించడంతోపాటు సర్టిఫికెట్లు అందిస్తున్నారని గుర్తు చేశారు. కుట్టు శిక్షణతో మహిళలకు స్థానికంగా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. మహిళలు సొంత కాళ్లపై నిలదొక్కుకునేందుకు కుట్టు శిక్షణ దోహదపడుతుందన్నారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సంగెంలో ఏర్పాటు చేసే టెక్స్ టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు దక్కుతాయని తెలిపారు. కేఎన్ఆర్ కంపెనీ, పోకర్నా గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మంత్రి దయాకర్ రావు కుట్టు మిషన్లు మహిళలకు సమకూర్చుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు నకరికంటి కొమరయ్య, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అంకుస్, సర్పంచ్ లు వల్లపు శోభ యాకయ్య,పందుల యాకయ్య, శ్రీపాల్ రెడ్డి,ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, కుంభం సుకన్య,దీకొండ కవిత బిక్షపతి,పల్లె దేవమ్మ,ఏపీఎం ఉపేందర్,హరిపిరాల ఉప సర్పంచ్ చెంచర్ల రాజు,వార్డు సభ్యులు ఉప్పమ్మ,జయమ్మ, మంజుల,తోట మురళి, నాయకులు గోసంగి భాస్కర్, రాఘవ రెడ్డి, మల్లేష్,బుర్రి మురళి,సీసీలు రేణుక, ఉషారాణి,పద్మావతి, ఉమాదేవి,వెంకటయ్య, మహిళా సంఘం నాయకురాలు లలిత,సీఏ వీరన్న,శిక్షకురాలు రేష్మ, సృజన తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దూకుడు

### మరోమారు ప్రచారానికి రానున్న రాహుల్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5:

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. తాజాగా మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణలో ప్రాచారనికి రారున్నారు. తెలంగాణలో వచ్చే రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున జాతీయ పార్టీల అగ్ర నేతల పర్యటనలు కొనసాగుతు న్నాయి. ప్రతి వారం అగ్ర నేతల సభలు, కార్యక్రమాలు ఉండేలా రాష్ట్ర విభాగాలు ప్రణాళిక చేసుకుంటు న్నాయి. ఈ మధ్యే ప్రధాని మోదీ, అమిత్ షా, సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ ఇలా అగ్ర నేతల రాకతో తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అక్టోబరు నెల రెండో వారంలో తెలంగాణ పర్యటనకు రానున్నారు. మొత్తం మూడు రోజులపాటు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించను న్నట్లు తెలుస్తోంది. రాహుల్ పర్యటనకు తెలంగాణ కాంగ్రెస్ అగ్ర నేతలు కార్యక్రమాలు రెడీ చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని ప్రజల్లోకి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎట్టి పరిస్థితుల్లో తెలం గాణలో అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది వారాల క్రితమే హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమా వేశం, కాంగ్రెస్ విజయభేరి పేర్లతో భారీ సభలు కూడా నిర్వహిం చారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగిన ఈ సభలో కాంగ్రె స్ ఆరు గ్యారంటీ హామీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చేది తామేనని.. ఆ వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. తుక్కుగూడ సభ కాంగ్రెస్ శ్రేణుల్లో బాగా ఉత్సాహం నింపింది.

## ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- కాంగ్రెస్ గ్యారెంటీలకు మేనిఫెస్టోతో విరుగుడు
- 16న వరంగల్ సభతో శంఖారావం పూరించనున్న కెసిఆర్

నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-అక్టోబర్5:

తెలంగాణలో ఎన్నికల హడావుడి పెరిగింది. అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మరింత వేగం పెంచనుంది. ఇప్పటికే అభ్యర్థుల జాబితా ప్రకటించి.. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో బిజీబిజీగా ఉన్నారు బీఆర్ఎస్ మంత్రులు. దశల వారీగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందిస్తోంది బీఆర్ఎస్ ప్రభుత్వం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రారంభిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోగా... చేయాల్సిన పనులు, ఇచ్చిన హామీలు నెరవేస్తున్నారు. ఈ క్రమంలో ఇక తొలి శంఖారావాన్ని వరంగ్ నుంచి కెసిఆర్ పూరించనున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా వ్యూహరచన చేస్తోంది బీఆర్ఎస్. ఎన్నికల బరిలో దిగే క్యాండిడేట్స్‌ను అందరి కంటే ముందుగా ఖరారు చేసింది. ఇప్పుడు మేనిఫెస్టోకు మెరుగులు దిద్దుతోంది. త్వరలోనే మేనిఫెస్టోను విడుదల చేయనుంది బీఆర్ఎస్. భారీ బహిరంగ సభ నిర్వహించి... మేనిఫెస్టోను రిలీజ్ చేసేందుకు ఎలాన్ చేస్తోంది. ఈనెల 16న వరంగల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి... ఆ సభలోనే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు.వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్ని మంత్రి హరీష్‌రావు. ఈనెల 16న వరంగల్ భారీ బహిరంగ సభ జరగబోతోందని చెప్పారు. వరంగల్ సభా వేదికలో సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రిలీజ్ చేయబోతున్నట్టు చెప్పారు. అంతేకాదు శుభవార్త వినడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కూడా ఆయన చూసించారు. అంతేకాదు... ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయ్యేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండబోతుందన్నారు మంత్రి హరీష్‌రావు. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై రోజూ ఏదో ఒక హింట్ ఇస్తూ... హైప్ క్రియేట్ చేస్తున్నారు మంత్రి హరీష్‌రావు. నిన్న కూడా మేనిఫెస్టో గురించి మాట్లాడారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో మహిళలకు ప్రత్యేక హామీలు ఉంటాయని చెప్పారాయన. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్.. మంచి పథకాలు ప్రకటించబోతున్నారని కూడా చెప్పారు. మేనిఫెస్టోలో మహిళల కోసం శుభవార్త ఉందంటూ ఊరించారు.

## దివ్యాంగుడిపై భౌతిక దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

- క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- వి-జాక్ కన్వీనర్ నల్లెల్ల రాజయ్య



వరంగల్, నేటి ఫోకస్ న్యూస్- అక్టోబర్ 05:

వరంగల్ జిల్లా చెన్నరావు పేట మండల కేంద్రానికి చెందిన ఎరుకల సామాజిక వర్గంతో పాటు పుట్టుక వికలాంగుడైన పల్లకొండ కుమార స్వామి సొంత ఇంటి జాగా విషయంలో భూ కబ్జాదారులు తన తల్లిదండ్రులను దూషిస్తూ ,దాడికి పాల్పడుతుంటే వారిని అడ్డుకోలేని అశక్తుడైన దివ్యాంగున్ని ఇంటిలో చొరబడి భౌతిక దాడికి పాల్పడటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ నల్లెల్ల రాజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.అక్రమంగా భూకబ్జాకు పాల్పడటమే కాకుండా అడ్డుకోబోయివ కుమార స్వామి వారి తల్లిందండ్రులను ,ఇంట్లో ఉండి ఫోటోలు తీస్తున్న కుమార స్వామిపై ఆగ్రహించి అమానవీయ భౌతిక దాడులకు పాల్పడిన జన్నూతుల మహేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ జన్నూతుల శ్రీధర్ రెడ్డి,,జన్నూతుల సాంబరెడ్డితో పాటు బొంత సారయ్య,బొంత రాజు లపై స్థానిక పోలీస్ అధికారులు తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ,వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వి-జాక్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వికలాంగుల సంఘాల అధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని తెలియజేస్తున్నామన్నారు.

## భూ వ్యవహారాల్లో పోలీసుల జోక్యం సరికాదు



తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 05:

భూ వ్యవహారాల్లో పోలీసుల అతి జోక్యం సరికాదని సిద్ధార్థ హై స్కూల్ చైర్మన్, మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో నిర్వహించిన సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడారు. పట్టణంలోని 278/బీ సర్వే నెంబర్ లో 38 గుంటల భూమిని తనతోపాటు ముత్తినేని జయ ప్రకాష్, అన్నా బత్తుల ప్రభాకర్ రావు లు కలిసి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాగా సదరు భూమిలో 24 గుంటలు తాను, సోదరుడు జయప్రకాశ్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన 14 గుంటల భూమి ముగ్గురి మధ్య ఉందని, దాన్ని అతిక్రమిస్తూ ప్రభాకర్ రావు ఫోర్జరీ సంతకాలతో దొంగ కాగితాలు సృష్టించి సదరు భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నాడన్నారు. ఈ భూ వివాదం కేసు కోర్టులో పెండింగులో ఉందని తెలిపారు. కోర్టులో కేసు ఉండగా ప్రభాకర్ రావు ఇటీవల అక్రమంగా ప్రహరీ గోడ కట్టాడని, ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు సైతం చేశామని తెలిపారు. తాను నడుపుతున్న సిద్ధార్థ పాఠశాలకు కిరాయి గుండాలతో వచ్చి తన సోదరుడిపై ప్రభాకర్ రావు దాడికి సైతం పాల్పడ్డాడని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడిగా చలామణి అవుతున్న ప్రభాకర్ రావుకు మద్దతుగా సిఐ సత్యనారాయణ నిలుస్తున్నాడని, తాజాగా తన సోదరున్ని బెదిరించి ప్రభాకర్ రావు భూమితో సంబంధం లేదని సీఐ సంతకం పెట్టించాడని తెలిపారు. సీఐ గులాబీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. నేరస్తులను అదుపు చేయాల్సిన పోలీసులు అదుపుతప్పుతున్నారని, భూ ఆక్రమణ దారులతో జట్టు కట్టి.. ఆర్థిక, స్థిరాస్తి వ్యవహారాల్లో బెదిరింపులకు బెదిరింపులకు పాల్పడటం సరి కాదన్నారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న భూముల వ్యవహారాల్లో పోలీసులు తల దూర్చవద్దని, సీఐ అదే మాదిరి వ్యవహరిస్తే డీజీపీ, ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయిస్తానన్నారు.



## కాకతీయ యూనివర్సిటీలో ధర్మారపు నాగయ్యకు డాక్టరేట్

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 05

చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు. నర్సయ్య యాకలక్ష్మి దంపతుల కుమారుడు. ధర్మారపు నాగయ్య తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జేఏసీ కన్వీనర్.కు కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధకులు. డి నాగయ్య డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి .మల్లారెడ్డి నాగయ్యకు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతానికి చెందిన ప్రముఖ కథ నవలా రచయిత అయినా శిరంశెట్టి కాంతారావు సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపై ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నాగయ్య పరిశోధన పూర్తి చేశాడు. ఈ పరిశోధన గ్రంథానికి కాకతీయ విశ్వవిద్యాలయం నాగయ్యకు డాక్టరేట్ ప్రధానం చేసారు..నాగయ్య ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అంతా కూడా గవర్నమెంట్ స్కూల్లో కాలేజీ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రవేట్ గా అధ్యాపకునిగా కొనసాగుతూనే.. తన ఇద్దరి బిడ్డల్ని కూడా గవర్నమెంట్ స్కూల్లో,కాలేజీ చదువుపించాడు.. పెద్దమ్మాయి స్పందన ఉస్మానియా మెడికల్ కాలేజీలో మెడిసిన్స్ అవుతుండగా చిన్నమ్మాయి వాణిశ్రీ.. ఐఐటీ మండి లో కెమికల్ ఇంజినీరింగ్ చదువుతుంది.. తండ్రికి సరిపోలిన... కూతుర్లు పుట్టినందుకు చర్లపాలెం గ్రామానికి ఆ ఊరి పాఠశాలకు గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు మంచి విద్యావంతులుగా ఎదుగుతున్నందుకు చర్లపాలెం గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు చాలా ఆనంద పడుతు అభినందనలు తెలియజేశారన్నారు. బంధుమిత్రులతో పాటు కుటుంబ సభ్యులు... నాగయ్య మహేశ్వరి దంపతులను పలువురు అభినందించారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చాం

### మంత్రి శ్రీనివాస యాదవ్ వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, మేడ్చల్-అక్టోబర్5: పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. పార్టీలకు అతీతంగా ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా కొర్రెములలో 720 మంది లబ్ధిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డబుల్ బెడ్‌రూం ఇడ్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రూ.10 వేల కోట్ల వ్యయంతో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించామన్నారు. అంతకుముందు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 200 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను మంత్రి తలసాని అందజేశారు. కులవృత్తుల వారికి అండగా నిలుస్తున్న బీసీ బంధు ఇస్తున్న ఒకేఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు.




# సలార్‌పై పెరుగుతున్న క్రేజ్

## రెండు ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన ఎంటర్‌టైనర్ 'సలార్' . హోంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా విడుదల చేయడానికి రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే! పలు వాయిదాల తర్వాత ఈ చిత్రం తేదీని ప్రకటించారు నిర్మాతలు. డిసెంబర్ 22న పాన ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విషయమై ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. సినిమా వాయిదా పడినా కనీసం ట్రైలర్ అయినా సమయానికి రిలీజ్ చేయాలని ఫ్యాన్స కోరుతున్నారు. దీంతో 'సలార్'కు రెండు ట్రైలర్లను విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఒక ట్రైలర్‌ను విడుదల చేయడానికి సర్వం సిద్ధం చేస్తున్నారట. అలాగే నవంబర్ చివర్లో మరో ట్రైలర్‌ను తీసుకురావడానికి ప్లాన చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్టులు ఎక్స్ (ట్విట్టర్)లో హల్‌చల్ చేస్తున్నాయి. అయితే దీనిపై నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే సలార్' టీజర్ ఎంతగా సంచలనం సృష్టించిందో తెలిసిందే! హీరోని ఎలివేట్ చేస్తూ టీనూ ఆనంద్ చెప్పిన సింపుల్ ఇంగ్లీష్ డైలాగ్స్ ప్రేక్షకుల్ని ఎంతగానో అలరించాయి. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన శ్రుతీహాసన కథానాయికగా నటిస్తోంది. జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియారెడ్డి కీలక పాత్రధారులు.



# ధోనీతో రణ్‌వీర్ భేటీ

టీమిండియా మాజీ క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ని బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో ధోనీ బుగ్గపై రణ్‌వీర్ ముద్దు పెట్టారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రణ్‌వీర్ ఇన్‌స్టా వేదికగా పోస్టు చేశారు. ఈ ఫొటోలకు 'మేరే మహీ..' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. కాగా, టాలీవుడ్ స్టార్ హీరో రామ్‌చరణ్ కూడా మహీని కలిసిన విషయం తెలిసిందే. బుధవారం ముంబైలో ధోనీని కలిశారు. వీరిద్దరూ ఒక యాడ్ షూట్ కోసం కలుసుకున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మిస్టర్ కూల్‌తో మెగా పవర్ స్టార్ మీట్‌కు సంబంధించిన ఫొటోలు కూడా ఇప్పటికే నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు ధోనీ కొత్త లుక్‌లో దర్శనమిస్తున్నాడు. చాలా స్టయిలిష్ లుక్‌తో అభిమానుల్ని అట్రాక్ట్ చేస్తున్నాడు. కొత్త తరహా హెయిర్ స్టయిల్‌తో డిఫరెంట్‌గా కనిపిస్తున్నాడు. కెరీర్ ఆరంభంలో టార్జన్ తరహా హెయిర్ స్టయిల్‌తో కిక్ ఇచ్చిన ధోనీ, మళ్లీ ఇప్పుడు దాదాపు అలాంటి హెయిర్ స్టయిల్‌తో ఆకట్టుకుంటున్నాడు. యాడ్ షూట్ కోసమే ధోనీ ఇలా కొత్త లుక్‌కు మారినట్లు తెలుస్తోంది.

# సత్యానంద్@ 50 వసంతాలు

పాపులర్ డైలాగ్, స్క్రిప్ట్ రైటర్ సత్యానంద్ రచయితగా తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో విజయవంతంగా 50 వసంతాలు పూర్తి చేసుకున్నారు. 1973లో సూపర్‌స్టార్ కృష్ణ ఐకానిక్ సినిమా ఆదుర్తి సుబ్బారావు డైరెక్ట్ చేసిన మాయదారి మల్లిగాడుతో అసిస్టెంట్ డైరెక్టర్, అసిస్టెంట్ రైటర్‌గా సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు సత్యానంద్. సత్యానంద్ మెమొరబుల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. బావోద్వేగ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు మెగాస్టార్ చిరంజీవి



ప్రియ మిత్రులు.. నాకు అత్యంత ఆప్తులు, మృదు భాషి , సౌమ్యులు, సత్యానంద్ తన సినీ ప్రస్థానంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఆయనకు నా హృదయ పూర్వక ఆత్మీయ శుభాకాంక్షలు. ఆయనతో నా వ్యక్తి గత అనుబంధం, నేను నటించిన చాలా చిత్రాల్లో ఆయన పోషించిన పాత్ర ఎంతో ప్రగాఢమైనది. ఎన్నెన్నో విజయవంతమైన చిత్రాలకి స్క్రిప్ట్ సమకూర్చి, పదునైన డైలాగ్స్ రాసి, మరెన్నో చిత్రాలకు స్క్రిప్ట్ డాక్టర్‌గా వుంటూ, ఎంతో మంది నేటి రచయితలకు, దర్శకులకు, నటులకు ఒక మెంటార్‌గా, గైడింగ్ ఫోర్స్‌గా, గొప్ప సపోర్ట్ సిస్టమ్‌గా వుంటూ.. సినిమాను ప్రేమిస్తూ, సినిమా నే ఆస్వాదిస్తూ, సినిమాని తన జీ వన విధానంగా మలచుకున్న నిత్య సినీ విద్యార్థి, తరతరాల సినీ ప్రముఖుల నీదరికీ.. మీరిలాగే మీ సినీ పరి జ్ఞానాన్ని, సినీ ప్రేమని, అందరికీ పంచుతూ, మరెన్నో చిత్రాల విజ యాలకు సంధానకర్తగా, మరో అర్ధ శతాబ్దం పాటు ఇంతే ఎనర్జీతో ఉం డాలని ఆశిస్తున్నానని సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేశారు. తన సోదరులు నాగ బాబు, పవన్ కల్యాణ్‌తో కలిసి సత్యానంద్‌తో దిగిన ఫొటోతోపాటు మరో స్టిల్‌ను ట్వీట్ చేశాడు మెగాస్టార్ చిరంజీవి. ఇప్పుడీ త్రోబ్యాక్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. చిరంజీవి నటిం చిన కొండవీటి సింహం, అభిలాష, యముడికి మొగుడుతోపాటు పలు చిత్రాలకు రైటర్‌గా పనిచేశారు.

# విజయ్ లియో 19న రిలీజ్‌కు సన్నాహాలు



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'లియో' త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా.. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అక్టోబర్ 19న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్, టైటిల్ ప్రోమో గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ లాంచ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లియో మూవీ ట్రైలర్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ మూవీ ట్రైలర్‌ను అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే డేట్ అయితే చెప్పారు కానీ ట్రైలర్ టైం చెప్పకపోవడంతో విజయ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇక 'మాస్టర్' తర్వాత విజయ్-లోకేశ్ కాంబోలో వస్తోన్న రెండో చిత్రమిది. ఇదిలా ఉండగా.. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. సెన్సార్ లియో సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేసింది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. రెండు గంటల నలభై నిమిషాల రన్‌టైమ్‌తో ఈ సినిమా ప్రదర్శితం కానుంది. ఇక రన్ టైమ్ ఈ సినిమాకు కలిసొచ్చేలానే ఉంది..